
అభివృద్ధి పనులను పర్యవేక్షిస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్

ముషీరాబాద్ నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం : ఎమ్మెల్యే

చిక్కడపల్లి, నవంబరు 21(ఆంధ్రజ్యోతి): ముషీరాబాద్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే ముఠాగోపాల్ పేర్కొన్నారు. తాను రెండుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత నియోజకవర్గాన్ని అద్దంలా తయారుచేశానని ఆయన ఈసందర్భంగా పేర్కొన్నారు. గాంధీనగర్ డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో ప్రజాభివృద్ధి పనులను శుక్రవారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీనగర్ డివిజన్‌లో కోట్లాది రూపాయలతో సీసీ రోడ్లు, విడిసీసీ రోడ్లు, తాగునీటి, సీవరేజ్ పైప్‌లైన్లు, ఎలక్ట్రిసిటి పోల్స్, బంచ్ కేబుల్స్ ఏర్పాటు చేయించానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు ఎం. రాకేష్, మీడియా ఇన్‌చార్జి ముచ్చకుర్తి ప్రభాకర్, నాయకులు ముఠా నరేష్, పున్న సత్యనారాయణ, గడ్డమీది శ్రీనివాస్ పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు : ఎమ్మెల్యే

రాంనగర్, నవంబరు 21(ఆంధ్రజ్యోతి) : అడిక్‌మెట్ డివిజన్‌లోని విద్యానగర్‌లో తాగునీరు, డ్రైనేజీ సమస్య పరిష్కారానికి చర్యలు చేపడుతున్నామని ఎమ్మెల్యే ముఠా గోపాల్ పేర్కొన్నారు. శుక్రవారం విద్యానగర్‌లోని అచ్యుతరెడ్డి మార్గ్‌లో రూ.2లక్షలతో నూతనంగా నిర్మించే తాగునీటి పైప్‌లైన్ నిర్మాణ పనులను ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. ఈ పనులను త్వరితగతిన ప్రారంభించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కె.సురేందర్, ముచ్చకుర్తి ప్రభాకర్, అనురాధ, బల్ల శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.


కార్యదర్శి పద్మజను సన్మానిస్తున్న చైర్మన్ ఉపేందర్‌రెడ్డి

గ్రంథాలయాల అభివృద్ధిలో ఉద్యోగుల పాత్ర కీలకం

● **నగర కేంద్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేశిరెడ్డి ఉపేందర్‌రెడ్డి**

చిక్కడపల్లి, నవంబరు 21(ఆంధ్రజ్యోతి): గ్రంథాలయాల అభివృద్ధిలో ఉద్యోగుల పాత్ర ఎంతో కీలకమైనదని హైదరాబాద్ నగర కేంద్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేశిరెడ్డి ఉపేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం చిక్కడపల్లిలోని సిటీసెంట్రల్ లైబ్రరీలో జరిగిన గ్రంథపాలకుల దినోత్సవ కార్యక్రమంలో గ్రంథాలయ వారోత్సవాలు విజయవంతంగా నిర్వహించిన సందర్భంగా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పొట్లూరు పద్మజతోపాటు ఉద్యోగులను అభినందించారు. చైర్మన్ మాట్లాడుతూ ప్రజలకు విజ్ఞానాన్ని అందించేవిధంగా గ్రంథాలయాలను తీర్చిదిద్దడంలో ఉద్యోగులు తమ విధులను అంకితభావంతో నిర్వహించడమే అందుకు కారణమన్నారు. గ్రంథాలయాల ఉద్యోగులను సన్మానించడం అంటే ఎంతో ముఖ్యమైన అంశమని వారి సేవలను అభినందించడమేనన్నారు. కార్యక్రమంలో గ్రంథపాలకులు, సిబ్బంది చంద్రకళ, సుబ్బలక్ష్మి, ప్రతిభారెడ్డి, వెంకటేష్‌యాదవ్, మహేందర్, వెంకటేశ్వరరెడ్డి, అవినాష్‌రావు, శ్రీకాంత్, ముత్యం, సునీత పాల్గొన్నారు.


అంజనికుమారిని విశ్వజనని సేవాపురస్కారంతో సత్కరిస్తున్న శంకరనారాయణ

మహిళలు అన్నిరంగాల్లో రాణించడం అభినందనీయం

చిక్కడపల్లి, నవంబరు 21(ఆంధ్రజ్యోతి): మహిళలు అన్నిరంగాల్లో రాణించడం అభినందనీయమని ప్రముఖ హాస్య అవధాని శంకరనారాయణ అన్నారు. ప్రగతి మహిళా సామాజిక సేవా సంస్థ 3వ వార్షికోత్సవాలు శుక్రవారం ఆర్టీసీక్రాస్‌రోడ్‌లోని కళాభారతి సిటీకల్చరల్ సెంటర్‌లో జరిగాయి. ఈసందర్భంగా సిటీ సివిల్‌కోర్టు సీనియర్ సూపరింటెండెంట్, ప్రముఖ సామాజికవేత్త పీవీపీ అంజనికుమారిని విశ్వజననిసేవా పురస్కారంతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ కవి గంటా మనోహర్‌రెడ్డి, పాటల రచయిత రాయరావు విశ్వేశ్వర్‌రావు, జ్యోతిచంద్రశేఖర్, ఇందిరబెనర్జీ, కార్యక్రమ నిర్వహణ సంస్థ అధ్యక్షులు సుధారాణి కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.


కమిటీ సభ్యులను సన్మానిస్తున్న అతిక్ హూర్ రెహమాన్ తదితరులు

ఆలిండియా జమాయ్ తుల్ అన్సార్ సంఘం ఎన్నిక

ముషీరాబాద్, నవంబరు 21(ఆంధ్రజ్యోతి) : ఆలిండియా జమాయ్‌తుల్ అన్సార్ సంఘం ఎన్నికలు శుక్రవారం భోలక్‌పూర్‌లో జరిగాయి. అధ్యక్షుడిగా ఖాజాబాబర్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా షేక్ మీరాన్, కార్యదర్శిగా అబ్దుల్ బారీ, సంయుక్త కార్యదర్శిగా మహమూద్ అలీ విజయం సాధించారు. ఈ సందర్భంగా వారిని భోలక్‌పూర్ డివిజన్ మాజీ ప్రధాన కార్యదర్శి ఎండి అతిక్ హూర్ రహమాన్ పూలమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు అక్లక్ హుస్సేన్, మహబూబ్, ఫహీమ్ తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలందించాలి


ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్యులతో మాట్లాడుతున్న ఎస్‌పీహెచ్‌వో డాక్టర్ పద్మజ

ముషీరాబాద్, నవంబరు 21(ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రజలకు మరింత మెరుగైన వైద్యసేవలు అందించాలని అంబర్‌పేట క్లస్టర్ ఎస్‌పీహెచ్‌వో డాక్టర్ పద్మజ సూచించారు. శుక్రవారం ముషీరాబాద్‌లోని ప్రభుత్వ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం(యూపీహెచ్‌సీ)లో జిల్లా వైద్యశాఖ ఆదేశాల మేరకు అంబర్‌పేట క్లస్టర్ పరిధిలోని యూపీహెచ్‌సీ, బస్తీ దవాఖానా వైద్యులతో అత్యవసర సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ పద్మజ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులను దృష్టిలో ఉంచుకుని వైద్య సిబ్బంది ఇంటింటికీ వెళ్లి ప్రజల ఆరోగ్య విషయాలు తెలుసుకుని వారికి మెరుగైన వైద్యసేవలు అందించాలన్నారు. గర్భిణుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక దృష్టి సారించడంతో పాటు ప్రభుత్వ ఆస్పత్రిలోనే వైద్యసేవలు పొందేలా సిబ్బంది కృషి చేయాలన్నారు. ఆస్పత్రుల్లో ఉన్న ల్యాబ్‌లలో ప్రజలకు పరీక్షలు ఎప్పటికప్పుడు నిర్వహిస్తూ రిపోర్టులు అందజేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ముషీరాబాద్, భోలక్‌పూర్ యూపీహెచ్‌సీ వైద్యాధికారులు డాక్టర్ మనోజ్‌రెడ్డి, డాక్టర్ సంజూసుధా, బస్తీ వైద్యాధికారులు పాల్గొన్నారు.

రోడ్ల ఆధునికీకరణకు చర్యలు తీసుకోవాలి


కమిషనర్ రవికిరణ్‌కు వినతిపత్రం ఇస్తున్న సయ్యద్ మసూద్, జఫీర్ ఉద్దీన్

ముషీరాబాద్ : భోలక్‌పూర్‌లో అధ్వానంగా ఉన్న రోడ్లను ఆధునీకరించి ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు సయ్యద్ మసూద్ జీహెచ్ఎంసీ అధికారులను కోరారు. శుక్రవారం జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ ఎన్ రవికిరణ్‌ను కలిసి రోడ్ల ఆధునికీకరణకై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మసూద్ మాట్లాడుతూ ఎంపీ అనిల్‌కుమార్‌యాదవ్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరవింద్‌కుమార్‌లు భోలక్‌పూర్ రోడ్ల దుస్థితిపై జీహెచ్ఎంసీ ఉన్నతాధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేశారని పేర్కొన్నారు. డివిజన్ అధ్యక్షుడు జఫీర్ ఉద్దీన్, నాయకులు రహీం, అల్లాఉద్దీన్, అక్బర్‌అలీ పాల్గొన్నారు.


వల విసిరే పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ముఠాగోపాల్, జైసింహ, ఆర్.కె. ప్రసాద్


విజేతలకు సర్టిఫికెట్లు అందజేస్తున్న ఏఐసీసీ మత్స్యకార జాతీయ కార్యదర్శి బిజ్జి శత్రు

మత్స్యకారులను అన్ని విధాలుగా ఆదుకోవాలి

ఎమ్మెల్యే ముఠా గోపాల్

ముషీరాబాద్, నవంబరు 21(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో చెరువులు, కుంట లు అభివృద్ధి చేసి మత్స్య సంపదను పెంచి మత్స్యకారులను అన్నివిధాలా ఆదుకోవాలని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ పేర్కొన్నారు. శుక్రవా రం ముషీరాబాద్‌లోని వాలీబాల్‌గ్రౌండ్‌లో గంగపుత్ర మహాసభ ఆధ్వర్యంలో ప్రపంచ మత్స్య దినోత్సవాన్ని పురస్కరించుకొని గంగపుత్ర వల విసిరే పోటీలను నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే గోపాల్ ఈ పోటీలను ప్రారంభించి మాట్లాడారు. దేశ, రాష్ట్ర ఆర్థిక సంపదలను సృష్టించడం లో మత్స్యకారుల కృషి ఎనలేనిదని అన్నారు. ఆర్థికంగా, రాజకీయంగా, విద్యాపరంగా వెనకబడిన మత్స్యకారులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక పథకాలు ప్రవేశపెట్టి అభివృద్ధి పరచాలి అన్నారు. రాష్ట్రంలో ఆధునిక చేపల మార్కెట్‌లను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం పోటీల్లో విజేతలైన వెంకటేశ్వర్లు, సంతోష్, ఉపేందర్‌లకు ఎమ్మెల్యే, బిజ్జి శత్రు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యువ నాయకుడు ముఠా జైసింహ, ఆలిండియా కాంగ్రెస్ ఫిషర్‌మెన్ కమిటీ కార్యదర్శి బిజ్జి శత్రు, సీనియర్ నాయకుడు ముచ్చకుర్తి ప్రభాకర్, గంగపుత్ర మహాసభ జాతీయ అధ్యక్షుడు ఆర్.కె. ప్రసాద్, మహిళా కమిటీ అధ్యక్షురాలు స్వరూప, నాయకులు సాయిలు, సురేష్, ఆనంద్, రాంచందర్, కె.ఎం శంకర్, గాండ్ల శివప్రసాద్, పూస గోరక్‌నాథ్, శ్రీకాంత్, హనుమంతు పాల్గొన్నారు.

మత్స్యకారుల సమస్యలు పరిష్కరించాలి


అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న గంగపుత్ర చైతన్య సమితి రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు మంగిళపల్లి శంకర్ గంగపుత్ర, కైరకొండ నర్సింగ్ గంగపుత్ర

కవాడిగూడ, నవంబరు 21(ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్రంలో మత్స్యకారులు ఎదుర్కొంటున్న న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని గంగపుత్ర చైతన్య సమతి రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు మంగిళపల్లి శంకర్ గంగపుత్ర, కైరకొండ నర్సింగ్ గంగపుత్రలు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఉన్న ఫిషరీస్ చైర్మన్ మెట్టు సాయికుమార్ వల్ల గంగపుత్రులకు న్యాయం జరగడం లేదని వారు ఆరోపించారు. అంతర్జాతీయ మత్స్యకార దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం లోయర్ ట్యాంక్‌బండ్‌లోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించే విధంగా ప్రభుత్వానికి కనువిప్పు కలిగించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేపలు పట్టే ప్రతి కులం మత్స్యకార కులం కాదని, సనాతన సంప్రదాయ మత్స్యకారుల బెస్త గూండ్ల గంగపుత్రులు మాత్రమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో గంగపుత్ర చైతన్య సమితి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పార్కుల సుందరీకరణకు కృషి

● **ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్**


పార్కులో పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జీహెచ్ఎంసీ అధికారులకు సూచిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

నల్లకుంట, నవంబరు 21(ఆంధ్రజ్యోతి): అంబర్‌పేట నియోజకవర్గంలో పార్కులో పరిసర ప్రాంతాల సందర్శకులకు ఆహ్లాదభరితమైన వాతావరణం కల్పించే విధంగా నాణ్యతాప్రమాణాలతో కూడిన అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తిచేయాలని ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ జీహెచ్ఎంసీ అధికారులను ఆదేశించారు. శుక్రవారం బాగ్‌అంబర్‌పేట డివిజన్ వైభవ్‌నగర్‌లోని పార్కును జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి ఎమ్మెల్యే సందర్శించారు. ఈ పార్కులో రూ.70 లక్షలతో కొనసాగుతున్న అభివృద్ధి పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్కులో పిల్లల ఆట స్థలం, ఓపెన్ జిమ్ వంటి సౌకర్యాలు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ప్రతినిత్యం ఉదయం, సాయంత్రం వేళల్లో చిన్న పెద్దలకు వాకింగ్, ఓపెన్ జిమ్, ఆట స్థలం, కూర్చోవడానికి సిమెంట్ బెంచీలు ఇతరత్ర సౌకర్యాల కల్పనకు కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఏఈ పృథ్వీ, వర్క్‌ఇన్‌స్పెక్టర్ రవి, జలమండలి అధికారులు మాజిద్, యూడీబీ డిప్యూటీ డైరెక్టర్ చంద్రశేఖర్, మేనేజర్ ధీరజ్, శ్రీధర్, బీఆర్ఎస్ బాగ్‌అంబర్‌పేట డివిజన్ అధ్యక్షుడు చంద్రమోహన్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దివ్యాంగులకు సహాయ పరికరాలు పంపిణీ చేయాలి

చిక్కడపల్లి, నవంబరు 21(ఆంధ్రజ్యోతి): వికలాంగులకు సహాయ పరికరాల పంపిణీని వెంటనే నిర్వహించాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక(ఎన్‌పీఆర్‌డీ) రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు వెంకట్, అడివయ్యలు శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. లబ్ధిదారుల ఎంపిక జరిగి నెలలు గడుస్తున్నా ఇంకా సహాయపరికరాలు పంపిణీ చేయడం లేదని ఆరోపించారు. డిసెంబరు 3లోపు వికలాంగులకు సహాయ పరికరాలు పంపిణీ చేయకపోతే ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.

మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్ కమిటీ ఎన్నిక

చిక్కడపల్లి, నవంబరు 21(ఆంధ్రజ్యోతి): తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్(సీఐటీయూ) రాష్ట్ర నూతన కమిటీని ఎన్నుకున్నారు. యూనియన్ నాలుగో మహాసభలు రంగారెడ్డి జిల్లాలో ఇటీవల జరగ్గా నూతన కమిటీని ఎన్నుకున్నట్లు ప్రధాన కార్యదర్శి ఎస్వి రమ తెలిపారు. అధ్యక్షురాలిగా వై స్వప్న, వర్కింగ్ అధ్యక్షురాలిగా మాధవి, ప్రధాన కార్యదర్శిగా ఎస్వి రమతో పాటు ఐదుగురు చొప్పున ఉపాధ్యక్షులు, కార్యదర్శులు, కోశాధికారిని ఎన్నుకున్నట్లు వివరించారు.

24న యువరాగం ఆర్ట్ థియేటర్స్ ప్రారంభం

చిక్కడపల్లి : యువ, నవ గాయనీగాయకులకు ఒక వేదికను కల్పించే ప్రధాన లక్ష్యంతో యువరాగం ఆర్ట్ థియేటర్స్ నూతన సాంస్కృతిక సంస్థను ఈనెల 24న ప్రారంభిస్తున్నట్లు ఆసంస్థ డైరెక్టర్ చంద్రశేఖర్ గొర్తి తెలిపారు. తిలక్‌రోడ్‌లోని తెలంగాణ సారస్వత పరిషత్ హాల్‌లో ప్రభుత్వ పూర్వ సలహాదారు డా. కేవీ రమణాచారి శుభాశీస్సులతో జరిగే ప్రారంభోత్సవ సభలో ప్రముఖ గాయకులు కె. రామాచారి, ఫలక్‌నుమ, చాదర్‌ఘాట్, జీడిమెట్ల ఇన్‌స్పెక్టర్లు ఏరుకొండ సీతయ్య, గడ్డం మల్లేశ్, బ్రహ్మమురారి అతిథులుగా పాల్గొంటారని సింగింగ్ స్టార్ విజయలక్ష్మి గీతాలు ఆలపిస్తారన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

చిక్కడపల్లి : ఆజామాబాద్ డివిజన్ పరిధిలో శనివారం విద్యుత్ సరఫరా ఉండదని ఏడీఈ నాగేశ్వరరావు తెలిపారు. స్పెన్సర్ 11కేవీ విద్యుత్ ఫీడర్ పరిధిలో ఉదయం 10నుంచి మధ్యాహ్నం 1 వరకు, మూన్ కేఫ్ పరిధిలో 11నుంచి 11.30 గోల్కొండ క్రాస్‌రోడ్ పరిధిలోని ప్రాంతాల్లో మధ్యాహ్నం 2నుంచి సాయంత్రం 5 గంటల వరకు సరఫరా ఉండదన్నారు.

25న హుండీ లెక్కింపు

చిక్కడపల్లి : చిక్కడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఈనెల 25న హుండీ ఆదాయం లెక్కింపు ఉంటుందని ఆలయ వ్యవస్థాపక వంశీయుడు జి. రాజేంద్రనాథ్‌గౌడ్ కుమారుడు శ్రీనాథ్‌గౌడ్, దేవాదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్, ఈవో కె. రామాంజనేయులు ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల భక్తులు ఈ లెక్కింపులో పాల్గొనవచ్చునని తెలిపారు.

రాష్ట్రంలో రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమే

● **వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**


ఎమ్మెన్ శ్రీనివాస్‌రావును సన్మానిస్తున్న కేటీఆర్

ముషీరాబాద్, నవంబరు 21(ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలో రాబోయే ఎన్నికల్లో గెలిచి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేది బీఆర్ఎస్సే అని మాజీమంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ కమిటీ అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. శుక్రవారం ముషీరాబాద్ నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఎమ్మెన్ శ్రీనివాస్‌రావు మర్యాదపూర్వకంగా కేటీఆర్‌ను కలిశాడు. ఈ సందర్భంగా పార్టీ కార్యక్రమాలు, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో నిర్వహించిన ప్రచార కార్యక్రమాలను ఆయనకు వివరించారు. అనంతరం కేటీఆర్ ఎమ్మెన్‌ను సన్మానించి మాట్లాడారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసే వారికి భవిష్యత్‌లో ఉన్నత పదవులు లభిస్తాయని అన్నారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ బీఆర్ఎస్‌ను ప్రజలకు మరింత చేరువ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యువ నాయకుడు ముఠా జైసింహ తదితరులు పాల్గొన్నారు.

కాలనీల్లో సమస్యలపై సీపీఎం సర్వే


కవాడిగూడ ముగ్గుబస్తీలో స్థానిక సమస్యలపై సర్వే నిర్వహిస్తున్న దశరథ్ తదితరులు

కవాడిగూడ, నవంబరు 21(ఆంధ్రజ్యోతి): కవాడిగూడ డివిజన్‌లోని ముగ్గుబస్తీ, రోటరీకాలనీ బస్తీల్లో నెలకొన్న సమస్యలపై సీపీఎం ముషీరాబాద్ జోన్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం సర్వే నిర్వహించారు. ఈ సర్వేలో సీపీఎం సెంట్రల్ సిటీ కార్యదర్శివర్గసభ్యుడు ఎం దశరథ్ పాల్గొని మాట్లాడుతూ ముగ్గుబస్తీ, రోటరీ కాలనీల్లో అనేక మంది పేదలు రేషన్‌కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్నా అందరికీ ఇవ్వలేదన్నారు. అదేవిధంగా వృద్ధాప్య, వితంతు పెన్షన్ల కోసం దరఖాస్తులు చేసుకున్నా ఐదు సంవత్సరాలుగా వారికి పింఛన్లు రావడం లేదన్నారు. అర్హులైన పేదలందరికీ వెంటనే ఆసరా పింఛన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. రోటరీకాలనీలో తాగునీరు రాత్రి సమయంలో రావడంతో ప్రజలు ఇబ్బందిపడుతున్నారని ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని తాగునీటి సరఫరా వేళలను మార్చాలని ఆయన అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం ముషీరాబాద్ జోన్ కార్యదర్శి ఆర్ వెంకటేష్, కార్యదర్శివర్గసభ్యులు పి విమల, టి మహేందర్, జోన్ నాయకులు వీరాచారి, బాలమణి తదితరులు పాల్గొన్నారు.

నల్లపోచమ్మ ఆలయం వద్ద అన్నదానం

బర్కత్‌పుర, నవంబరు 21(ఆంధ్రజ్యోతి) : నిరుపేదల ఆకలి తీర్చడానికి అన్నదానాలు ఎంతో దోహదపడతాయని ఇసామియబజార్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కల్వకుంట్ల శ్రీనివాస్ ఎగుప్తా తెలిపారు. శుక్రవారం స్థానిక నల్లపోచమ్మ ఆలయం వద్ద ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పేదల సంక్షేమం కోసం పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మురళీకృష్ణ, విక్రమ్, రవికుమార్, భ్రమరాంబ, నగిత, సుభాషిణి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు పనులను వేగవంతంగా పూర్తి చేయాలి


పనులను పర్యవేక్షిస్తున్న కార్పొరేటర్ పావనీవినయ్‌కుమార్

చిక్కడపల్లి, నవంబరు 21(ఆంధ్రజ్యోతి): రోడ్డు నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తిచేసి కాలనీవాసులకు అందుబాటులోకి తీసుకురావాలని గాంధీనగర్ కార్పొరేటర్ ఎ. పావనీవినయ్‌కుమార్ అధికారులకు సూచించారు. డివిజన్‌లోని అశోక్‌నగర్ ఎస్‌బీహెచ్ కాలనీలో రూ. 22లక్షల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న వీడీసీసీ రోడ్డు నిర్మాణ పనులను శుక్రవారం కార్పొరేటర్ జీహెచ్ఎంసీ డీఈఈ గీత, ఏఈ అబ్దుల్‌సలామ్, వర్క్‌ఇన్‌స్పెక్టర్ మహేష్‌లతో కలిసి పర్యవేక్షించారు. చిక్కడపల్లి వివేక్‌నగర్ ఆంజనేయస్వామి ఆలయం వెనకాలనుంచి ఎస్‌బీహెచ్ కాలనీ వరకు చాలా కాలంగా రోడ్డు నడవలేని స్థితిలో ఉందని వాహనదారులు, కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనే కార్పొరేటర్ ఫిర్యాదుతో జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ అధికారులు రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నేతలు వినయ్‌కుమార్, కాలనీవాసులు విశ్వనాథ్, విఠల్‌రావు, రామ్‌కిషోర్, కాంతి, శ్రీకాంత్ పాల్గొన్నారు.

హాస్టల్ మూడో అంతస్తు నుంచి పడి యువకుడి మృతి


ఆనంద్(ఫైల్)

కవాడిగూడ, నవంబరు 21(ఆంధ్రజ్యోతి): హాస్టల్ భవనం మూడో అంతస్తు నుంచి కిందపడి తీవ్రగాయాలై ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సివిల్స్ ప్రిపేర్ అయ్యే యువకుడు మృతిచెందిన సంఘటన దోమలగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలోని న్యూ అంబేడ్కర్‌నగర్‌లో గురువారం అర్ధరాత్రి జరిగింది. దోమలగూడ సీఐ ఎండీ అంజద్‌అలీ తెలిపిన వివరాల ప్రకారం.. భూపాలపల్లి జిల్లా అంబడపల్లికి చెందిన బాసాని ఆనంద్(26) రెండు సంవత్సరాల క్రితం నగరానికి వచ్చి అశోక్‌నగర్‌లోని వివిధ సివిల్స్ కోచింగ్ సెంటర్లలో కోచింగ్ తీసుకుంటూ సమీపంలోని న్యూఅంబేడ్కర్‌నగర్‌లోని లోటస్ బాయ్స్ హాస్టల్‌లో ఉంటున్నాడు. ప్రతి రోజు స్టడీ హాలుకు వెళ్లి వచ్చేవాడు. గురువారం అర్ధరాత్రి రెండు గంటల ప్రాంతంలో హాస్టల్‌లోని మూడో అంతస్తు భవనంపై నుంచి ప్రమాదవశాత్తు పక్క హాస్టల్‌లోని టెర్రస్‌పై పడిపోయాడు. రేకులు విరిగిపోవడడంతో ఆనంద్ కిందపడిపోయాడు. దీంతో ఆనంద్‌కు తీవ్ర గాయాలయ్యాయి. దోమలగూడ పోలీసులు చికిత్స కోసం ఆనంద్‌ను సమీపంలోని ఆర్టీసీక్రాస్‌రోడ్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించారు. పరిస్థితి విషమించడంతో అతడిని సికింద్రాబాద్‌లోని మరొక ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. తలకు తీవ్రగాయాలు కావడంతో చికిత్స పొం దుతూ ఆస్పత్రిలో మృతిచెందినట్లు డాక్టర్లు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చురీకి తరలించి ఆనంద్ కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.


మాట్లాడుతున్న మాజీ న్యాయమూర్తి చంద్రకుమార్ తదితరులు

రాజశేఖర్ కిడ్నాప్, హత్యపై విచారణ జరిపించాలి

రాంనగర్, నవంబరు 21(ఆంధ్రజ్యోతి): దళిత యువకుడు ఎర్ర రాజశేఖర్ కులదురహంకార హత్యపై సిట్టింగ్ జడ్జిచే సమగ్ర విచారణ జరిపించాలని, కులోన్మాద క్రూర హత్య హంతకులను కఠినంగా శిక్షించాలని హైకోర్టు మాజీ న్యాయమూర్తి చంద్రకుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం సుందరయ్యవిజ్ఞాన కేంద్రంలో కేవీపీఎస్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. దేశంలో దళితులు, ముస్లింలు, క్రైస్తవులపై దాడులు జరుగుతున్నాయని ఆరోపించారు. ఇటీవల తెలంగాణలో కులోన్మాద క్రూర హత్యలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.స్కైలాబ్‌బాబు, ఉపాధ్యక్షుడు ఎం.ప్రకాష్ కరత్‌ల అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు జి.రాములు, వి.లక్ష్మి నాగేశ్వర్, ఎం.డి.వహీద్, వీరస్వామి, తిరుపతి, శ్యాం, విజయరాజు, రాంబాబు, సుబ్బారావు, భాగ్య, మధు, శ్రీనివాస్, బాలస్వామి పాల్గొన్నారు.


డీజీపీకి వినతిపత్రం ఇస్తున్న తెలంగాణ మాల సంఘాల జేఏసీ నేతలు మందల భాస్కర్, చెరుకు రాంచందర్, బేర బాలకిషన్

మాలలకు జరుగుతున్న అన్యాయంపై వినతి

కవాడిగూడ, నవంబరు 21(ఆంధ్రజ్యోతి): తెలంగాణలో 30లక్షల మందికిపైగా ఉన్న మాల విద్యార్థులు, ఉద్యోగులు, నిరుద్యోగులకు జరుగుతున్న అన్యాయంపై డీజీపీ శివధర్‌రెడ్డికి తెలంగాణ మాల సంఘాల జేఏసీ నేతలు శుక్రవారం వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా జేఏసీ చైర్మన్ మందల భాస్కర్, గౌరవ చైర్మన్ చెరుకు రాంచందర్, గ్రేటర్ జేఏసీ చైర్మన్ బేర బాలకిషన్, మాల స్టూడెంట్స్ జేఏసీ అధ్యక్షుడు మాదాసు రాహుల్‌రావు మాట్లాడారు. మాలలకు విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో జరుగుతున్న నష్టంపై కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తుందని ఆరోపించారు. మాలలకు జరుగుతున్న అన్యాయంపై సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లాలని వారు డీజీపీకి వివరించారు.

సత్యసాయిబాబా శతజయంతి ఉత్సవాలు

రాంనగర్ : సత్యసాయిబాబా శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకుని విద్యానగర్‌లోని శివమందిర ప్రాంగణంలో శుక్రవారం ఓంకార సుప్రభాతం నగర సంకీర్తనతో కార్యక్రమాలు జరిగాయని హైదరాబాద్ జిల్లా సర్వీస్ కోఆర్డినేటర్ దేవేందర్ తెలిపారు. ఉదయం మహిళా విభాగంచే నిత్యపూజ కార్యక్రమం, 12గంటలకు నారాయణ సేవా కార్యక్రమం, సాయంత్రం వేదపారాయణ, గోపూజ, భక్తి సంగీత కార్యక్రమం, భజన, సత్యసాయిబాబా ఉపన్యాసం, మంగళహారతితో ముగిశాయి.



గోల్నాక డివిజన్ అన్నపూర్ణ నగర్‌లోని బేతెల్‌గాస్పల్ చర్చి లో పాస్టర్ సుధాకర్ ఆధ్వర్యంలో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. చిన్నారులకు ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. జి.వరకుమార్, ఆర్.పి.జేమ్స్, సారా క్రిస్టఫర్ నర్సింహులు పాల్గొన్నారు. - గోల్నాక, ఆంధ్రజ్యోతి